క్లుప్తంగా

ఓటు విలువను గుర్తించాలి

• ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేశ్‌రెడ్డి



నందిపేట్: హిందువులు ఓటు విలువను గుర్తించాలని ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేశ్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని పోలింగ్ బూత్‌లను సోమవారం పరిశీలించి మాట్లాడారు. హిందువులు పోలింగ్‌కు దూరంగా ఉండడంపై అసహనం వ్యక్తం చేశారు. మైనార్టీలు ఐక్యంగా ఉండి గంటల తరబడి క్యూలైన్‌లో నిలబడి ఓటు వేస్తున్నారని వారిని చూసైనా హిందువులు మారాలని అన్నారు. ఎమ్మెల్యే వెంట పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

ముగిసిన సప్తాహం



బోధన్: సాలూర మండలంలోని సాలంపాడ్ గ్రామస్తులు హనుమాన్ మందిరం వద్ద ఏర్పాటు చేసిన సప్తమ హరినామ సప్తాహం సోమవారం ముగిసింది. ఉదయం నుంచి మండపంలో భజనలు, హరినామ సంకీర్తనలు కొనసాగాయి. సప్తాహం ముగింపు సందర్భంగా సాలూర సొసైటీ సీఈవో బస్వంత్‌రావు కుటుంబీకులు రామలింగేశ్వరాలయంలో శివలింగానికి అన్నపూజ, అభిషేకాలు చేశారు. ఆలయం ప్రాంగణంలోనే అన్నదానం నిర్వహించారు. గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

సూర్యవాహనంపై ఉత్సవమూర్తుల ఊరేగింపు



భీమ్‌గల్: పట్టణ కేంద్రంలోని లక్ష్మీనృసింహ స్వామి ఆలయంలో స్వామి వారి ఉత్సవాలు ఆదివారం ప్రారంభమయ్యాయి. ఉత్సవాల్లో భాగంగా రెండో రోజైన సోమవారం స్వామి వారి ఉత్సవ విగ్రహాలను ఆలయ కమిటీ సభ్యులు సూర్యవాహనంపై ఉంచి ఊరేగించారు. ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేపట్టారు. భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఆలయంలో పూజలు



బాల్కొండ: మండల కేంద్రంలోని లింగమయ్య ఆలయంలో సోమవారం అన్నదానం నిర్వహించారు. ప్రతి నెల రెండవ శనివారం అన్నదానం నిర్వహిస్తామని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. పూజా కార్యక్రమంలో ప్రభుత్వ మాజీ విప్ ఈరవత్రి అనిల్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తానన్నారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఈరవత్రి అనిల్‌ను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రవీణ్, జక్క పోశెట్టి, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

దంచి కొట్టిన వాన..



బాల్కొండ: ముప్కాల్ మండల పరిధిలోని పలు గ్రామాల్లో ఆదివారం రాత్రి అకాల వర్షం దంచి కొట్టింది. దీంతో సజ్జ కోతలు కోసి ఆరబెట్టిన కంకులు జలమయమయ్యాయి. రోడ్ల వెంబడి ఉన్న చెట్లు విరిగిపడ్డాయి. విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. మూడు రోజులుగా అకాల వర్షాలు కురుస్తుండడంపై అన్నదాతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆరుగాలం శ్రమించిన పంట నీటి పాలు కావడంతో ఆవేదన చెందుతున్నారు. వర్షపు నీటి ధాన్యం, సజ్జ కుప్పలు తడిసి ముద్దయ్యాయి. ప్రభుత్వం తమను ఆదుకోవాలని బాధిత రైతులు కోరుతున్నారు.



ముగిసిన ఎన్నికల పోలింగ్

• ఆర్మూర్, బాల్కొండ, బోధన్ నియోజకవర్గాల్లో పోలింగ్ సరళిని పరిశీలించిన అభ్యర్థులు
• ఓటు హక్కును వినియోగించుకున్న ప్రముఖులు
• బందోబస్తు నిర్వహించిన పోలీసులు



దత్తాపూర్‌లో ఓటు వేసేందుకు బారులు తీరిన ఓటర్లు



జానకంపేట్‌లో మాట్లాడుతున్న ధర్మపురి అర్వింద్



నందిపేట పోలింగ్ కేంద్రంలో ఎమ్మెల్యే రాకేశ్‌రెడ్డి



ఎడపల్లి మండలం పోచారంలో ఓటేసిన యువత



సాలూరలో పోలింగ్ కేంద్రం వద్ద బారులు తీరిన ఓటర్లు



బోధన్‌లో..



రెంజల్‌లో బారులు తీరిన మహిళా ఓటర్లు

సాక్షి, నెట్‌వర్క్: జిల్లాలోని ఆర్మూర్, బాల్కొండ, బోధన్ నియోజకవర్గాల్లో నిజామాబాద్ పార్లమెంట్ స్థానానికి నిర్వహించిన పోలింగ్ ప్రక్రియ సోమవారం ప్రశాంతంగా ముగిసింది. ఆర్మూర్ నియోజకవర్గంలో 73.07, బోధన్‌లో 70.84 పోలింగ్ శాతం నమోదైంది. ఆయా పోలింగ్ కేంద్రాలను ప్రధాన పార్టీల అభ్యర్థులు ధర్మపురి అర్వింద్, బాజిరెడ్డి గోవర్ధన్, జీవన్‌రెడ్డి పరిశీలించారు. ఆర్మూర్ పట్టణంలోని రాజారాంగనగర్ కాలనీ ప్రాథమిక పాఠశాలలో ఉన్న పోలింగ్ కేంద్రంలో ఈవీఎం అరగంట పాటు మొరాయించింది. డొంకేశ్వర్ మండలం సిర్పూర్ జీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్‌లో వీవీపాట్ మొరాయించగా 15 నిముషాల్లో వేరే వీవీపాట్‌ను ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరించారు. ఎన్నికల్లో అభ్యర్థులు, పలువురు ప్రముఖులు, ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోలింగ్ కేంద్రాల్లో వైద్యశాఖ తగు చర్యలు చేపట్టింది. పలువురు స్వచ్ఛంద సంస్థ సభ్యుల ఓటర్లకు మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. పోతంగల్ మండలం హంగర్గాలో పోలింగ్ కేంద్రం వద్ద బీఆర్ఎస్, బీజేపీ నాయకుల మధ్య వాగ్వాదం జరిగింది. కోటగిరి మండలం బస్వాపూర్‌లో పది నిమిషాలు, కొత్తపల్లిలో 20 నిమిషాలు పోలింగ్ ఆలస్యంగా ప్రారంభమైంది. పోలీసులు పోలింగ్ కేంద్రాల వద్ద భారీ బందోబస్తు నిర్వహించారు.



బాల్కొండలో బారులు తీరిన ఓటర్లు

ఓటు వేసిన ప్రముఖులు



కిసాన్‌నగర్‌లో ఓటేసిన ఈరవత్రి అనిల్ | చౌట్‌పల్లిలో ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే అన్నపూర్ణ | సావెల్‌లో సునీల్‌రెడ్డి



ఆర్మూర్‌లో ఓటేసిన చైర్‌పర్సన్ లావణ్య | బోధన్‌లో మున్సిపల్ చైర్‌పర్సన్ పద్మాశరత్ రెడ్డి | ఆర్మూర్‌లో ఏసీపీ గంగాధర్



పచ్చలనడ్కుడలో రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్‌రెడ్డి | కమ్మర్‌పల్లిలో వివరాలు తెలుసుకుంటున్న పరిశీలకురాలు ఎలిస్ వజ్ ఆర్ | ఆర్మూర్‌లో విజయ కేతనం చూపుతున్న బాజిరెడ్డి గోవర్ధన్

మాది తొలి ఓటు..



ఆర్మూర్‌లో తొలి ఓటు వేసిన ఆదిత్య, చందన కీర్తన్, రెడ్డి ప్రణీత,



సాలూరలో.. | రుద్రూర్‌లో అక్షయ | తొర్లిలో.. అర్బస్, అశ్వక్, కమ్మర్‌పల్లిలో.. యువకుడు



ఆర్మూర్ బాలుర పాఠశాలలో యువకులు



పెగడపల్లిలో..

వయస్సు మీద పడినా.. వైకల్యం బాధిస్తున్నా..



ఆర్మూర్‌లో ఓటేసిన వృద్ధులు | అంబం(ఆర్)లో.. | పడగల్‌లో 98ఏళ్ల వృద్ధురాలు | సాలూర మండల కేంద్రంలో..



రెంజర్లలో.. | కమ్మర్‌పల్లిలో.. | నీలాలో.. | తల్వేదలో.. | కిసాన్‌నగర్‌లో..



దత్తాపూర్‌లో.. | జలాల్పూర్‌లో.. | శక్కర్‌నగర్ కాలనీలో.. | పెంటకలాన్‌లో.. | నవీపేటలో.. | మోర్తాడ్‌లో.. | వన్నెల్(కె)లో..

వలస కార్మికులకు షాక్..

• ఓటర్ల జాబితా నుంచి విదేశాలకు వెళ్లిన వారి పేర్ల తొలగింపు
• ఓటుకు దూరమైన వలస జీవులు



కుర్మ రమేశ్

మోర్తాడ్: మండలంలోని వడ్యాట్‌కు చెందిన కుర్మ రమేశ్ వారం రోజుల క్రితం గల్ఫ్ నుంచి సెలవుపై ఇంటికి వచ్చాడు. పార్లమెంట్ ఎన్నికల్లో ఓటేసేందుకు వెళ్లిన అతనికి పేరు లేనందున అధికారులు ఓటు వేసేందుకు నిరాకరించారు. తాను ఏడాదికి ఒకసారి ఇంటికి వచ్చి వెళ్తున్నానని గతంలో అనేక మార్లు ఓటు వేశానని సంబంధిత అధికారులకు విన్నవించినా ఓటు వేసేందుకు అవకాశం ఇవ్వలేదని రమేశ్ పేర్కొన్నారు. ఇది ఒక్క రమేశ్‌కు ఎదురైన చేదు అనుభవం కాదు. అనేక మంది వలస కార్మికులకు సోమవారం రోజున పోలింగ్ స్టేషన్‌లలో ఎదురైన పరాభవం. ఓటరు కార్డులు ఉన్నా విదేశాలకు వలస వెళ్లారనే కారణంతో ఓటర్ల జాబితాల నుంచి తొలగించడంతో వలస కార్మికులకు షాక్ తగిలిందనే వాదన వినిపిస్తోంది. నిజామాబాద్ పార్లమెంట్ స్థానం పరిధిలోని ఏడు అసెంబ్లీ సెగ్మెంట్ల నుంచి వలస వెళ్లిన కార్మికుల సంఖ్య 1.48 లక్షలు ఉంటుందని అంచనా. ఇందులో అనేక మంది సెలవులపై ఇండ్లకు చేరుకున్నారు. కొంత మంది పేర్లు జాబితాల్లో ఉండగా ఎక్కువ మంది పేర్లు జాబితాల నుంచి తొలగించబడ్డాయి. ఫలితంగా వలస కార్మికులు అనేక మంది ఓటు హక్కుకు దూరమయ్యారు. బూత్ లెవల్ అధికారి(బీఎల్‌వో)ల నిర్లక్ష్యంగా కారణంగానే వలస కార్మికుల పేర్లు ఓటర్ల జాబితాల నుంచి మాయం అయ్యాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. విదేశాలకు వలస వెళ్లిన వారి పేర్లు తొలగించాలా వద్దా అనే విషయంలో స్పష్టత లేకపోయినా కేవలం స్థానికంగా ఎక్కువ కాలం ఉండటం లేదనే సాకుతో వలస కార్మికుల పేర్లను ఓటర్ల జాబితా నుంచి తొలగించినట్లు తెలుస్తోంది. ఇకనైనా ఎన్నికల కమిషన్ దీనిపై స్పందించి వలస కార్మికుల పేర్లను ఓటర్ల జాబితా నుంచి తొలగించకుండా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.



పిప్రిలో ఓటు వేయడానికి బారులు తీరిన ఓటర్లు



కోటగిరిలో..



గుమ్మిర్యాల్ పోలింగ్ కేంద్రంలో వైద్య సిబ్బంది



కమ్మర్‌పల్లిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి

సినిమాలు తెలుగు/హిందీ/ఇంగ్లీష్



పీవీఆర్ మల్టీప్లెక్స్(ఆర్మూర్)

స్క్రీన్-1 – ఆ ఒక్కటీ అడక్కు (తెలుగు) – 01.20, ఆరంభం (తెలుగు) – 4.15, ప్రసన్న వదనం (తెలుగు) – 7.10, బ్రహ్మచారి (తెలుగు) 10.15

స్క్రీన్-2 – కింగ్‌డమ్ ఆఫ్ ద ప్లానెట్ ఆఫ్ ది ఏప్స్ – 11.45, 2.55, 6.05, 9.15

స్క్రీన్-3 – ప్రతినిధి-2 (తెలుగు) – 12.15, 6.20, 9.15, బాక్ (తెలుగు) – 3.10

స్క్రీన్-4 – కృష్ణమ్మ (తెలుగు)- 12.45, 3.40, 6.35, 9.30

వివాదాస్పదమైన వీవోఏల తీరు..

• మహిళా సంఘాల సభ్యులకు డబ్బులు పంపిణీ చేసిన వైనం

మోర్తాడ్: గ్రామ సమాఖ్యల అసిస్టెంట్(వీవోఏ)ల పనితీరు పార్లమెంట్ ఎన్నికల వేళ వివాదాస్పదంగా మారింది. రాజకీయ పార్టీలు అప్పగించిన డబ్బుల పంపిణీ కార్యక్రమాన్ని కొందరు వీవోఏలు తమ భుజాలపై వేసుకోవడం విమర్శలకు తావిస్తోంది. జిల్లాలోని పలుచోట్ల మహిళా సంఘాల సభ్యులకు వీవోఏలే ఓటుకు ఇంతా అంటూ రాజకీయ పార్టీల నాయకులు అందించిన డబ్బులను పంపిణీ చేయడంపై చర్చ జరుగుతోంది. డబ్బుల పంపిణీ ఇంతలా జరుగుతున్నా పోలీసు, అధికార నిఘా బృందాలు సైతం ఇటు చూడక పోవడం గమనార్హం. ఇకనైనా ఉన్నతాధికారులు స్పందించి ఓటర్లను ప్రలోభపెట్టేలా వ్యవహరిస్తున్న పలువురు వీవోఏలపై చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

సీబీఎస్ఈ ఫలితాలు విడుదల

నిజామాబాద్‌అర్బన్: సీబీఎస్ఈ ఫలితాలు విడుదలయ్యాయి. ఎస్ఎస్ఆర్ డిస్కవరీ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. పాఠశాలకు చెందిన విద్యార్థి సాత్విక్ 454/500 మార్కులు సాధించి టాపర్‌గా నిలిచారు. ఇదే పాఠశాలకు చెందిన శరణ్యారెడ్డి 446, ఘనశ్రీ 438, జగ్‌ప్రీత్‌సింగ్ 431, యస్తుతసాయి 429, లతిక 428, కుశాల్ 421, శ్రీమాయి 418, చేతన్ 411, శ్రీనిధి 410, శ్రీతన్‌రెడ్డి 409, విష్ణుప్రియరెడ్డి 405, మల్లిరెడ్డి అస్మిత 400 మార్కులు సాధించారు. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు పాఠశాల డైరెక్టర్ మారయ్యగౌడ్ అభినందనలు తెలిపారు. ప్రతి ఏటా ప్రత్యేక ప్రణాళికతో విద్యార్థులను ఉత్తములుగా తీర్చిదిద్దుతున్నామన్నారు.

ఘనంగా ఆదిశంకరాచార్యుల జయంతి

నిజామాబాద్‌నాగారం: నాగారంలోని వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో సోమవారం ఆదిశంకరాచార్యుల జయంతిని నగర విశ్వబ్రాహ్మణ స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన చిత్రపటానికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పలువురు భక్తులు శంకరుల విజయాలను ప్రబోధించారు. సంఘ ప్రతినిధులు గుత్ప సదానంద్, కట్కం ప్రభు, విశ్వరోజు లక్ష్మణాచారి, యాదోజు శ్రీనివాస చారి, చిలుముల భూషణాచారి, శ్రీరామోజు చంద్రశేఖర్, దేవునిగారి కృష్ణ పాల్గొన్నారు.